# మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నిరుపేదలకు అండగా



హుజూర్‌నగర్//మనప్రజాప్రతినిధి: హుజుర్నగర్ పట్టణం 19 వార్డ్ కు చెందిన జాల సరిత , జలా ప్రకాష్ వల్లపుదాసు రమేష్ వల్లపుదాసు ఆరాధ్య వారికీ అనారోగ్యం కారణం ప్రవైయేట్ హాస్పటల్ లో చాలా ఖర్చు కావడం వల్ల వారికి సీఎం సహాయనిధి కీ దరకస్తూ చేయించడం జరిగింది. భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నలమదా ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో నీరు పేదలకు అండగా ఉండాలని సీఎం సహాయం చెక్స్ ను ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీసులో హుజుర్నగర్ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ 19 వార్డ్ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు యల్లమ్మ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జలా సరితాకు 24000, వల్లపుదాసు ఆరాధ్యకు 25000, మరియు వల్లపుదాసు రమేష్ 25000,చెక్స్ ను ఆందించడం జరిగింది షైక్ సైదా గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందుతుందిఅన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన పేదలకు సన్నబియ్యం రేషన్ కార్డు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ కీ గేమ్ చేంజర్ గా పనిచేస్తుంది అని తెలియజేయారు. 19 %ష్ట్ర% వార్డ్ లొ ప్రజలకు మౌలిక వసతులు కలిపించుడం లొ వార్డ్ అధ్యక్షులు వల్లపుదాస్ కృష్ణ గౌడ్ ఎల్లపుడు అందుబాటులో వుంటారని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లో అమలకు కృషి చేస్తుంది అని తెలియజేసారు.

# రక్షణ చట్టాల పై విద్యార్థులకు అవగాహన



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం, కొమరవెల్లి మండల కేంద్రం,వేచరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఐపీఎస్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు,బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు,గుడ్ టచ్ బాడ్ టచ్,ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు,సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు,మైనర్ డ్రైవింగ్,అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నరేందర్, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,హెడ్ కానిస్టేబుల్,మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న,కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే అభివృద్ధి





మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం కొమరవెల్లి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు కూడా ప్రజా పాలనలో సంబరాలు చేసుకునే విధంగా ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసినందుకు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారా అని? ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇల్లు నిర్మించుకోవడం కోసం ఒక్కో లబ్ధి దారునికి ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఒక్కొక్క నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు కేటాయించి పేద ప్రజలు గృహవసతి ఏర్పరచుకోవడానికి ప్రకటించిన స్కీం అని అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ఫోటో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోటో పెట్టి తమ పార్టీ ఏదో సాధించినట్టు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు అని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చినవి అని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే గులాబీ పార్టీ వాళ్లు చేస్తున్న హడావిడిని చూసి జనాలు నవ్వుకుంటున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటల్ టింకల్ ల్యాబ్ శిక్షణ





మనప్రజాప్రతినిధి//మద్దూరు జులై 16:మద్దూరు మండలం పెదిరిపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అటల్ టింకల్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మక ఆవిష్కరణ అటల్ టింకల్ ల్యాబ్లు చాలా దోహత పడాలని జిల్లాలో రెండు కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మరికల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరిపాడు కేంద్రాలలో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కేంద్రాలలో పీఎం పాఠశాలల నుండి ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు

ఈ శిక్షణ కార్యక్రమం జులై16 బుధవారం నుండి జులై 17 వరకు రెండు రోజులు ఉంటుందని తెలిపారు. 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణప్ప అధ్యక్షతన బుధవారము శిక్షణ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగాలు చేయించి వారికి ఉపయోగపడేటట్లు ఉండాలని తెలియజేశారు. ఈ యొక్క శిక్ష కార్యక్రమంలో 9 పాఠశాల నుండి 27 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ అరుణ్ శ్రీనివాస్, పురుషోత్తం, వివేక్ , పాఠశాల ఉపాధ్యాయులు, రాజరత్నం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కొనరావుపేట పాఠశాలలో ఘనంగా మెహంది బోనాల పండుగ




మనప్రజాప్రతినిధి//రాజన్నజిల్లా జూలై ,16:పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ కొనరావుపేట పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో ఈరోజు మెహందీ మరియు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రుల సహకారంతో బోనాలను ఇంటి నుండి తీసుకొని రావడం జరిగింది అదేవిధంగా పిల్లలు పోతురాజు వేషధారణతో అలరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ మురళి నాయక్ మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్. భాస్కర్. రాము. వెంకటేష్. సంజీవ్. శృతి. అనూష. రాధా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కొమ్మూరి చొరవతో చుంచనకోట గ్రామానికి సబ్ స్టేషన్



మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం బుధవారం రోజున చేర్యాల మండలం లోని చుంచనకోట, దానం పల్లి, గ్రామాలకు 33/11 కెవి సబ్ స్టేషన్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కృషితో రెండు గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది. ఈరోజు చుంచన కోటలో సబ్ స్టేషన్ కి స్థలం ఎమ్మార్వో ఇవ్వడం జరిగింది. స్థలం యొక్క ఎమ్మార్వో చేతుల మీదుగా అందుకున్న చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి,మాజీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో చుంచునుకోట గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామానికి సహకరించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులకు ఎప్పటికి రుణపడి ఉంటామని కొమ్ము రవి,ఆది శ్రీనివాస్,నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్, గూడెపు మహేష్, చుంచనకోట,గ్రామస్తులు, తెలిపారు.

# నిత్య అన్నదానానికి 1,00,116 విరాళం



మనప్రజాప్రతినిధి//గుంటూరు:గుంటూరు, పెదకాకాని జూలై 16 (మన ప్రజా ప్రతినిధి) : పెదకాకాని, శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన శ్రీ తేజ కౌషిక్ బుధవారం 1,00,116 విరాళం ఇచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి గోగినేని లీలా కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.భక్తులు అన్నదానానికి మరియు ఆలయ అభివృద్ధికి విరివిగా విరాళాలు ఇచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లు చెప్పడం సిగ్గుచేటు
-జనగామ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానిక షాది ఖానా ఫంక్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంగళవారం రోజు చేర్యాల,కొమురవెల్లి, మద్దూరు,దూల్మిట మండలాలకు చెందిన లబ్ధిదారులకు కలెక్టర్ ఆఫీసులో ప్రొసిడింగ్ పేపర్ అందజేయడం,ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు వారి నాయకులు వలనే ఇందిరమ్మ ఇండ్లు వచ్చినట్టు వారే ఇచ్చినట్టు మాజీ సీఎం కేసీఆర్,జనగామ ఎమ్మెల్యే పల్లాకు పాలాభిషేకం చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు .ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సిద్దిపేట కలెక్టర్ లబ్ధిదారులకుఇస్తే,కెసిఆర్,పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఫ్లెక్సీలకు పాలాభిషేకం ఏంటని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రొసిడింగుల మీద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు ఉన్నాయి కానీ, మీ బిఆర్ఎస్ నాయకుల ఫోటోలు ఉన్నాయా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ నిలదీశారు.ఇకనైనా మీ నాయకులకు,కార్యకర్తలకు చెప్పండి.గత పది సంవత్సరాలు మీరు మాముళ్ళు తీసుకొని, మీకు నచ్చిన వారికి బీసీ బందులు, దళిత బందుల పేరు చెప్పి అక్రమ వసూలు చేసిన ఘనత మీది. నియోజకవర్గంలో ఏ పని చేయని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడము సిగ్గుచేటు అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు సంబరాలు చేయడం సిగ్గుచేటు అని,ఇక నుండి అయినా ఇలాంటి చర్యలు మానుకొని ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేగా పని చేయాలని మీకు ఓటు వేసినందుకు ప్రజలకు సేవ చేస్తే మంచిది అని తెలిపారు.లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగడుగున అడ్డుకోవడం జరుగుతుందని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు,అసెంబ్లీ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు,కొమురవెల్లి మండల అధ్యక్షుడు ఎరుపుల రాజు,దూల్మిట్ల మండల అధ్యక్షుడు దారావత్ సుమన్,చేరియల టౌన్ నాయకులు బొడిగ రమేష్,నీలం సన్నీ, ఆరుట్ల వినీత్, ఇమ్మడి రాజు,మేడిచేల్మి రాకేష్, సొంటే విక్రమ్ సాగర్ తదితరులు పాల్గొన్నార

# చేర్యాల ప్రజల ఆకాంక్ష నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



-జేఏసీ చైర్మన్ వకుళభరణం నర్సయ్య పంతులు
-జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం,ర్యాలీ

మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి,గాంధీ సెంటర్ వరకు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు ఆధ్వర్యంలో మానవహారంతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేర్యాల ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జేఏసీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని దూల్మిట్ట,మద్దూర్, కొమురవెల్లి,చేర్యాల అఖిల పక్ష జేఏసీ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టి గాంధీ కూడలి వరకు జెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలతో హెూరెత్తిస్తూ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా అధికారికంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. చేర్యాల ప్రాంతం విద్య, వైద్య,వ్యాపార రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేర్యాల రెవెన్యూ డివిజన్ను వంద రోజుల్లో చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి జనగామ బహిరంగ సభలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని విమర్శించారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు బలంతో అధికార పార్టీ అభ్యర్థుల డిపాజిట్లను గల్లంతు చేసి తగిన రీతిలోగుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు.ప్రభుత్వం దిగివచ్చేదాకా ఆందోళన ఆపేది లేదని,జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనేత ముస్త్యాల బాల్ నర్సయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్,టీటీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్,అంకుగారి శ్రీధర్ రెడ్డి,చేర్యాల మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్,కొమురవెల్లి మాజీ ఎంపీపీ తలారి కీర్తన –కిషన్ మాజీ జెడ్పిటిసి సిద్ధప్ప, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, శెట్టిపల్లి సత్తిరెడ్డి, మంగోలు చంటి, వడ్లకొండ సంజీవులు, రాళ్లబండి నాగరాజు, తిరుపతి రెడ్డి, వెంకట్ మావో, మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి నాచాగోని పద్మ– వెంకట్ గౌడ్ తో పాటు నాలుగు మండలాల అఖిలపక్షం పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు,వర్తక వాణిజ్య సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాతకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల సమర్పణ



సదాశివపేట జూలై 16( మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):సదాశివపేట పట్టణం, పాతకేరిలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం నుండి శ్రీ దుర్గాభవాని మాత మందిరం వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను పద్మశాలి కుల బంధువులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి నియోజకవర్గం ఎం ఎల్. ఎ సతీమణి శ్రీమతి చింతా అరుణ, కుమారుడు చింతా సాయినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించి బోనాలను ప్రారంభించారు. పట్టణ పద్మశాలి సేవాసంఘం నాయకులు చింతా ఆనంద్, మధునాల నర్సింలు, చింతా శేఖర్, పట్టణ అధ్యక్షులు మేకల జనార్ధన్ పాల్గొన్నారు. ఆశాడ మాస సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలను దుర్గాభవాని మాతకు మరియు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు చిల్వేరి రవి, కార్యదర్శి కొంగరి ప్రభు, గాజుల కృష్ణ, మాణిక్యం, పరామదాసు, న్యాలం ఫణి కృష్ణ, రుమాండ్ల రాజు, నెల్లి కృష్ణ, ఆర్. ప్రకాష్, జగదీశ్వర్, అమృతం స్వామి, బిజ్జరాజు, రామ కృష్ణ, బాబు, కొంగరి నర్సింలు, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు సేవ చేయ్యడం ఎంతో సంతోషం






-ప్రజాసేవయె తమ కర్తవ్యం
-నిరుపేద పేద ప్రజల సేవ చేయడమే తమ లక్ష్యం
-బీఆర్ఎస్ మండల నాయకులు మద్దెల రాజయ్య

మనప్రజాప్రతినిధి// మిరుదొడ్డి : నిరుపేద ప్రజలకు సేవ చెయ్యడం. ప్రజాసేవె తమ లక్ష్యయమని. గ్రామానికి వైకుంఠ రథాన్ని మిత్రబృందంతో కలసి విరాళంగా ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు మద్దెల రాజయ్య మిత్ర బృందం నిరుపేద ప్రజల సేవ చేయడమే తమ లక్ష్యమని బావించి నిరుపేద ప్రజలకు సేవ చెయాలనె మంచి ఉద్దేశ్యంతో గ్రామానికి వైకుంఠ రథం మిత్ర బృందంతో కలిసి నేటి రోజున బుధవారం స్థానిక రామాలయం టెంపుల్ ఆవరణలో వైకుంఠ రథాన్ని గ్రామానికి మిత్ర బృందంతో కలిసి విరాళంగా ఇచ్చారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైనా చనిపోయిన వారికి తన వంతు సహాయము ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. తమకు సహకరించిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మిత్ర బృందం ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా నిరుపేదలు చనిపోయిన ఈ వైకుంఠ రథాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సాన యాదగిరి, నేరండ్ల శ్రీకాంత్ గౌడ్,రెడియో చంద్రశేఖర్, హెూటల్ యాదగిరి, కటికే రాంఛంద్రం,కుర్మ శివలింగం, వంజరి భూపతి, శ్రీశైలం రాజు, రామచారి, గున్నాల స్వామి,చాకలి లింగం, వజ్జపల్లి కిషన్ రావు, చాకలి అంజయ్య, సొల్లు లచ్చయ్య, తదితరులు ఉన్నారు.

# 5ఉచిత వైద్య శిబిరం



మనప్రజాప్రతినిధి//తెలుగుదినపత్రిక సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గంలో గల ఝరాసంగం మండలంలో హెూలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో లింగాయత్ సత్రం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిభిరంలో కార్డియాలజీ, ఆప్తోమలజీ,ఆర్థోపెడిక్ లతో పాటు బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ గారు మాట్లాడుతూ చుట్టుపక్కలగల గ్రామాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యా పరీక్షలు చేయించుకొనేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు హెూలిస్టిక్ హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లయ్య స్వామి, వేణుగోపాల్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయశంకర్ పాటిల్, సంగమేశ్వర్, వీరన్న పటేల్, లియాఖత్ అలీ,రాజేందర్ సింగ్

# హుజూర్ నగర్ పురపాలక సంఘ ఉద్యోగుల ఆటల పోటీలు

మనప్రజాప్రతినిధి //హుజూర్ నగర్:హుజూర్ నగర్ పురపాలక సంఘ కార్యాలయం నుంచి 100 రోజుల ప్రణాళిక స్వచ్ఛత కాంపిటీషన్ లో భాగముగా పురపాలక సంఘ కార్యాలయ ఉద్యోగులు అందరికీ ఆటల పోటీలు అనగా క్రికెట్, కబడ్డీ,టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించుట జరిగినది.గ్రీన్ వుడ్ పాఠశాల ఎన్ ఎస్ పి క్యాంపు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణం పరిశుభ్రత పై డ్రాయింగ్ కాంపిటీషన్స్



-విద్యార్థులకు పర్యావరణం పరిశుభ్రత పై డ్రాయింగ్ కాంపిటీషన్స్



నిర్వహించి మొదటి బహుమతి పొందిన సఫియా తనీమ్ 8 వ తరగతి,శ్రీకాంత్ 10 వ తరగతి ,2 వ బహుమతి నేహ శ్రీ 6 వ తరగతి,వివేక్ 9 వ తరగతి పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయుట జరిగినది ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమీషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, పి ఈ టి గ్రీన్ వుడ్, ఎన్ ఎస్ పి క్యాంపు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పురపాలక సంఘ అన్ని విభాగముల విభాగాధిపతులు కార్యలయ సిబ్బంది మరియు మెప్మా ఆర్ పి లు అందరు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కు అందించిన బైరి ప్రవీణ్ కుమార్

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: అనగా తేదీ 16 జూలై 2025 బుధవారం రోజున సిద్దిపేట పట్టణం చెందిన తోట్ల కనకయ్య గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం చెక్కును అందించడం జరిగింది. నాడు బాధితుడు అనారోగ్యంతో హాస్పిటల్ లో ఖర్చులపాలు కాగా, అతనికి మేమున్నామని ధైర్యం చెప్పి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అతని జరిగిన ఆర్థిక భారాన్ని తగ్గిస్తానని సిద్దిపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది బైరి ప్రవీణ్ కుమార్




వారి కుటుంబానికి ధైర్యం చెప్పగా, అతని చెప్పిన విధంగానే బాధితుని ఆర్థిక దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేయించి దానికి సంబంధించిన చెక్కును ఈరోజు బాధితుని కుటుంబానికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న కనకయ్య కుటుంబీకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రావడం వల్లనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఈ విధంగా ప్రభుత్వం నుంచి సామాన్యులమైన తమకు ఆర్థిక సహాయం లభిస్తుందని అసలు ఎన్నడూ ఊహించలేదని, కానీ అలాంటి మా ఊహకు అందని విషయాన్ని నిజం చేయడంలో మా వెన్నంటే నడిచిన సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు న్యాయవాది బైరి ప్రవీణ్ కుమార్ గారికి మా కుటుంబం ఎంతో రుణపడి ఉందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇంచార్జ్ మరియు వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ బైరి నాగమణి గారు, 38వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండబైన రాజుగారు తదితర పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

**-గ్రామ పంచాయతీ కారోబార్ బిల్ కలెక్టర్ జెఏసి సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా కొండా సైదులు గౌడ్ నియామకం**

**-గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ సూర్యాపేట జిల్లా కోశాధికారిగా కొండా సైదులు నియామకం**





(గరిడేపల్లి జులై 16 ప్రజాప్రతినిధి న్యూస్) :సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కొండా సైదులు గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇట్టి బిల్ కలెక్టర్ కొండా సైదులు గౌడ్ ని గత కొన్ని సంవత్సరాల క్రితం జెఏసి గరిడేపల్లి మండల అధ్యక్షులుగా ఎన్నికైన ఆనతి కాలంలోనే తాను చేస్తున్న ఉద్యమా పని తీరుకు జేఏసి మరియు జేఏసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కే నాయుడు సమక్షంలో జేఏసి సూర్యాపేట జిల్లా కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ జేఏసీ కోశాధికారి కొండా సైదులు గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండా సైదులు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సూర్యాపేట జిల్లా కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ జేఏసీ కోశాధికారి గా నియమాకం చేసిన జేఏసి రాష్ట్ర జిల్లా నాయకులకు గరిడేపల్లి మండల వ్యాప్తంగా నాతో పని చేస్తూ నా ఎన్నికకు సహకరించిన నా తోటి గ్రామ పంచాయితీ బిల్ కలెక్టర్లకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ నాపై నమ్మకంతో సూర్యాపేట జిల్లా కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ జేఏసీ కోశాధికారిగా నన్ను ఎన్నిక చేసినందుకు మన గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు.

# మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం

**-ఈ భూమిని నేలను, గాలిని, కలుషితం కాకుండా కాపాడుకుంటాం**

**-యంగ్ ఎర్త్ లీడర్స్,స్కూల్ ఎర్త్ క్లబ్స్**

**-ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి**




మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి:గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో పకృతిపై అవగాహన కార్యక్రమం జరిగింది.మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం,ఈ భూమిని నేలను, గాలిని, కలుషితం కాకుండా కాపాడుకుంటాం అని నూతనంగా ఎన్నికైన యంగ్ ఎర్త్ లీడర్స్,స్కూల్ ఎర్త్ క్లబ్ నాయకులు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో గడ్డిపల్లి గ్రామం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పుడమి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డా. ప్రసన్న కుమారి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం లో అనేక రకాల మార్పులు జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎన్నో






రకాల కంపెనీలు వచ్చి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయని దానివల్ల మానవ మనుగడే గతితప్పిపోతుందని మనం చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నామని రానున్న రోజుల్లో ఆక్సిజన్ కోసం యుద్ధాలు జరిగే అవకాశం ఉందని పర్యావరణాన్ని కాపాడుకొని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని, మొక్కలను పెంచడం పాఠశాల నుంచే ప్రారంభించి మన గ్రామాన్ని గ్రీన్ విలేజ్ గా, గ్రీన్ పట్టణాలుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని స్వచ్ఛమైన ఆక్సిజన్ ని అందించే బాధ్యత మీదే అని అన్నారు. అనంతరం మదర్ ట్రీ డిక్లరేషన్ చేసి, బేస్ లైన్ సర్వే చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పుడమి నాయకులు మా వంతుగా పాఠశాలలో మా ఇళ్ళలో మా చుట్టుపక్క ప్రదేశాలలో మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడటంలో మా వంతు కృషి చేస్తామని, ప్లాస్టిక్ నిషేధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. నాగరాజు, విష్ణువర్ధన్, శ్రావణ్ కుమార్, శివకృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రమీల, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్య, స్కూల్ ఏర్త్ క్లబ్, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ టైలర్ చారి జన్మదిన వేడుకలు

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 16.: ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక టైలర్స్ యూనియన్ కార్యాలయంలో సీనియర్ టైలర్ చారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ టైలర్ చారి కి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రేస్ పార్టీ నేతలు కమల్ పాషా,విరివాడ నాగభూషణం, మహ్మద్ యాసీర్, షేక్ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా భరోసా కార్యక్రమంలో
## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:ఎస్పీ సూర్యాపేట, కే నరసింహ ఉత్తర్వుల మేరకు కోదాడ రూరల్, రజిత రెడ్డి ఆధ్వర్యంలో చింతలపాలెం ఎస్సై ప్రభుత్వ కస్తూరిబా పాఠశాలలో ప్రజా భరోసా కార్యక్రమం లో భాగంగా విద్యార్థినిలకు మహిళల పట్ల ఉన్నటువంటి చట్టాలపై అవగాహన కల్పిస్తూ మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన మరియు మానసిక ఒత్తిడిని



అధిగమించేందుకు తీసుకోవాల్సిన సూచనలు చేస్తూ వారి భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు అవకాశాల పట్ల అవగాహన కల్పిస్తూ, చదువు పట్ల క్రమశిక్షణ , ప్రజా భరోసా కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కోదాడ సిఐ రజిత రెడ్డి మేళ్లచెరువు ఎస్ ఐకి పరమేష్ చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి గారు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# గురుకులాలను
## మరింత బలోపేతం చేయండి



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి: గురుకులాలను మరింత బలోపేతం చేయండి. విద్యార్థులకు నాణ్యమైన విద్య,బోజనం అందించాలి. ఉద్యోగుల నియామకాలు, బదిలిలు,ప్రమోషన్ ల లో అన్యాయం చేస్తే ఉపేక్షించం. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గురుకుల విద్యాలయాలను మరింత బలోపేతం చెసి విద్యార్డులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆదేశించారు. బుధవారంనాడు నాడు హైదరాబాదు మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవన్ లోని గురుకుల సొసైటీ కార్యాలయంలో గురుకులాల పై ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గురుకులాల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి ,ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి జొనల్ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారి ని మి పిల్లలుగా భావించి వారు విద్య లో ముందంజ వేసే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. విద్యాలయాలలో ర్యాగింగ్ కు,ఆత్మహత్యలు,గంజాయి,డ్రగ్స్ లకు తావులేకుండా చేయాలని,మానసిక నిపుణులతో పిల్లల కు కౌన్సిలింగ్ చేయించి విద్యార్థులు బంగారు భవిష్యత్తు ను తీర్చితిద్దాలన్నారు. గురుకుల ప్రతిష్ఠ ను కాపాడాలన్నారు. పిల్లల ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. సింగరేణి తదితర సంస్థల సహకరం తీసుకొని సిఎస్ అర్ నిధుల ద్వారా కనీస సదుపాయాలను పెంపొందించాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించమన్నారు. స్వంత భవనాలు శిధిలావస్థకు గురైనాయని,ప్రవెట్ భవనాలలో కనీస వసతులు లేవని,నిధులు మంజూరై న భవనాల నిర్మాణాలకు కాంట్రాక్టర్లు ముందు కు రావడం లేదని పలువురు జోనల్ అపిసర్లు చైర్మన్ కు విన్నవించారు. ముఖ్యమంత్రి, డిప్యూటి సియం సంక్షేమ మంత్రుల దృష్టి కి తీసుక వెళ్ళి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్ ,రెణికుంట ప్రవీణ్, కమిషన్ డిడి చరణ్ దాస్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,ఎన్జిఓ వెంకటేష్, రాజేష్ ఉన్నాతాధికారులు పాల్గొన్నారు. గురుకులాల అడ్మిషన్ లు,బదిలిల కొసం కార్యాలయం వద్ద బారులు తీరిన తల్లిదండ్రుల దరఖాస్తు ల పై సంతకాలు చెసి అందరికి చదువుకునె అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు.



# సర్దుబాటు మొదట
## గ్రామపంచాయతీ పరిధిలో

### -అసంబద్ధమైన జిల్లా ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలి
### -డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై 16:14%-07-%2025 రోజున రాత్రి విడుదల చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఉపాధ్యాయ సర్దుబాటు లో అనేక రకాల లోపాలు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని డి టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. 14వ తేదీ రాత్రి చాలా ఆలస్యంగా విడుదల చేసిన ఉత్తర్వులలో ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 25 మరియు డిఎస్ఈ ప్రొసీడింగ్. 1267 ఉత్తర్వులను అనుసరించలేదు. ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ విద్యార్థుల సంఖ్య (యుడైస్ ం)ఆధారంగా తేదీ 15 -7-25 ననుసరించి వర్క్ అడ్జస్మెంట్ చేస్తామని గత 15 రోజుల క్రింద డీఎస్సీ నుంచి ప్రొసీడింగ్ విడుదల అవడం జరిగినది కానీ అలా జరుగలేదు... యూడైస్ ఇంపోర్ట్ లో చాలా లోపాలు ఉన్నాయి ,రెండవ తరగతి నుండి పై తరగతి లకు యాడ్ స్టూడెంట్ లేకపోవడం వలన చాలా పాఠశాలలు ఇంపోర్ట్ చేయలేకపోయాయి, అందువలన ఫిజికల్ ఎన్రోల్మెంటుకు యుడైస్ ప్లేస్ ఎన్రోల్మెంట్ కు తేడాగా ఉన్నది. సర్దుబాటు మొదట గ్రామపంచాయతీ పరిధిలో, ఆ తర్వాత స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో, ఆ తర్వాత మండల పరిధిలో, ఆ తర్వాత పక్క మండల పరిధిలో సీనియర్ కు అవకాశం ఇస్తూ, సీనియర్ నిరాకరించిన పక్షంలో జూనియర్ ను సర్దుబాటు చేస్తూ జరపాలి. కానీ విడుదల చేసిన సర్దుబాటు ఉత్తర్వుల్లో వీటన్నిటిని కూడా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా, పాఠశాల విద్యార్థుల సంఖ్యను కూడా పట్టించుకోకుండా సర్దుబాటు చేయడం జరిగింది ఈ ఉత్తర్వుల వల్ల చాలామంది ఉపాధ్యాయులు తీవ్రమైన మానసిక వేదనకు, బాధకు గురి అవుతున్నారు. అలాగే తగినంత విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలలు కూడా నష్టం జరుగుతుంది. కాబట్టి వెంటనే ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను సవరించవలసిందిగా డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయంలో ఈ రోజు జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు జిల్లా పరిపాలన అధికారికి ప్రాతినిధ్యం చేశామని,వెంటనే ఉత్తర్వుల్లో లోపాలను , అ శాస్త్రీయమైన సర్దుబాటు వల్ల నష్టానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అవురం సుధాకర్ రెడ్డి, లివంగ తిరుపతిలిలు తెలియజేశారు. వారితో పాటు స్టేట్ కౌన్సిలర్ మంగళగిరి చక్రపాణి పాల్గొన్నారు....డీఈవో గారు అందుబాటులో లేనందున సూపరిండెంట్ భూపతి గారికి ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగిందని డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతిలి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో
## రైతులకు కష్టాలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జులై 16,:రైల్వే అధికారులు, రైల్వే బ్రిడ్జి,ఏర్పాటు చేయడంతో రైతులు కష్టాలు పాలవుతున్నరు, వివరాలకు వెళితే. చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో జాతీయ రహదారి 44 కు వెళ్లే దారిలో నిజామాబాద్ టూ హైదరాబాద్ కు వెళ్లే రైల్వే దారిలో, రైల్వే అధికారులు, రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేశారు. పొలంపల్లి రైతులు,తమ వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే వారికీ ఈ దారే వాళ్లకు మోక్షం,ఇక్కడ చిన్న వర్షం పడ్డ బ్రిడ్జి కింద 8 అడుగుల లోతు వరకు నీళ్లు నిలవడంతో వ్యవసాయదారులు, కూలీలు,చాలా ఇబ్బందులు గురవుతున్నారు, బ్రిడ్జి అవతల వైపు తమ గ్రామస్తులకు100 ఎకరాలు వ్యవసాయ భూమి ఉన్నదని, అక్కడ బ్రిడ్జి క్రింద వర్షం నీళ్లు రావడంతో, రైతులు తమ గ్రామం నుండి చేగుంట, టు,రెడ్డిపల్లి, మోడల్ స్కూల్,నుండి తిరిగి రావాలని, దీనితో తమకు 8 కిలోమీటర్ల దూరం తిరిగి, తమ పొలాలకు రావాల్సి ఉంటుందని, దీని ద్వారా మాకు చాలా ఇబ్బంది కి గురవుతున్నామని, ప్రతి సంవత్సరం రైల్వే అధికారులకు ఇట్టి సమస్యపై విన్నవించిన స్పందించడం లేదని, ఇప్పటికైనా అధికారులు,నాయకులు, క్షేత్రస్థాయిలో, పరిశీలించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని,గ్రామస్తులు కోరుతున్నారు

# ఆర్థిక సహాయం

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 16:చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన ఈరపట్నం రాములు మరణించిన విషయం తెలుసుకొని, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కేజీ ల బియ్యం అందజేశారు,ఈ కార్యక్రమంలో తీయేటి రాధాకృష్ణ,,కురువ కుమార్, శివుడు ,ప్రశాంత్ ,సురేష్ ,ఐలయ్య ,సందీప్ ,మద్దు రాజశేఖర్, ఇరపట్నం రాములు, ఎల్లం ,మాదాపురం ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు



# మాపైన చేస్తున్న దౌర్జన్యం



సదాశివపేట జులై 16 (మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) :సదాశివపేట పట్టణంలో పద్మశాలీలకు సంబంధించిన గతంలో నాలుగు కులదైవాలు ఉండేవి అలాంటి సమయంలో పట్టణంలోని అన్ని కులదైవాలకు సంబంధించిన పెద్దమనుషులు మా కులము యొక్క అభివృద్ధి కొరకు గొల్ల కేరి యందు కొంత స్థలము ఖరీదు చేసి ఉంచారు. ఈ స్థలము సదాశివపేట పద్మశాలి అందరికీ సంబంధించినవి దీనినే ధ్రువపరిచే డాక్యుమెంటు నెంబర్ 131/1982 ఇప్పి స్థలం మున్సిపాలిటీ యందు పద్మశాలి యువజన సంఘం పేరుపైన ముటేషన్ కాబడి ఉన్నది. అయితే దీనిని గొల్ల కేరి లోని చింత గోపాల్ తండ్రి చింత నాగభూషణం మధునాల నర్సింహులు తండ్రి మధునాల ముత్తయ్య చింత ఆనంద్ తండ్రి శ్యాం రావు అనే వ్యక్తులు ఇది మాదే అని వాదిస్తున్నారు మేము వెళ్లి ఇది అందరికీ సంబంధించినదని చెబితే మాపై దౌర్జన్యం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తారో వెళ్ళండి ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి ఇది మాదే అని వ ు ా ం ? ం గా వాదిస్తున్నారు. కావున తమరు మాకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయగలరని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారి గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నక్క పప్పీ, మునిపల్లి రామకృష్ణ, గుండు రవి, పట్నం సురేష్, గున్నాల సత్యం, గడీల బాబు, పొన్న మారుతి పాల్గొన్నారు.

# ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించిన సీఎంరేవంత్ రెడ్డి

**-దరువు ఎల్లన్నకు వరించిన సలహాదారు పదవి**

**-శాలువా కప్పి సన్మానించిన విజయ్ కుమార్**



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివార్సిటీ కేంద్రంగా తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసి పడేలాగా విద్యార్థులతో పాటు తెలంగాణ ప్రజలను మేలుకొలుపుతూ, ఆ ఉద్యమ నాయకుడిగా సరైన దారిలో నడిపించిన దరువు ఎల్లన్న ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పర్యాటక, భాషా సాంస్కృతిక సలహారలుగా ఎల్లన్నను నియమించిన సందర్భంగా మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కల్సి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నియామకం తో ఉద్యమకారునికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు విజకుమార్ పేర్కొన్నారు.అలాగే తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ నేత దుర్గం భాస్కర్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన సందర్భంగా ఆయనను కూడా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం , ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు బ్రహ్మము, నాగరాజులు పాల్గొన్నారు.